క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి : పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో స్థానిక ప్రిన్స్ హోటల్ నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు సోమవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ హరినాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఆర్కే ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం దా తల సహకారంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జ డల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఆర్కే ఆస్పత్రి వైద్యుడు రాజకుమార్ పాల్గొన్నారు.

రామకృష్ణమఠం ఆధ్వర్యంలో..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో రామకృష్ణమఠం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జయమ్మ, సాయి, ప్రియాంక పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఆలేరురూరల్ : దళితుబంధు రెండో విడత అమలు చేయాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 10వ వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు గూడెపు మాధవ్, పదో వార్డు యూత్ అధ్యక్షుడు కందుల వినయ్, రాజు, కందుల టింకు, ప్రవీణ్, తరుణ్, వికాష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

బొమ్మలరామారం : ముదిరాజ్ సంఘం మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాగుల బల్‌రామ్, ప్రధాన కార్యదర్శిగా కుక్కదువ్వ గణేష్, ఉపాధ్యక్షుడిగా ఎలబోయిన జంగయ్య, జింక నరేందర్, యూత్ అధ్యక్షుడిగా దండు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సురేష్, ఉపాధ్యక్షులుగా పుల్లూరి ప్రశాంత్, ఇండ్ల తిరుపతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మేడబోయిన గణేష్, ఎలబోయిన రవిశంకర్, సత్యనారయణ, రామకృష్ణ, దండు అమరేందర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మాధవనగర్ కాలనీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భోగ గణేశ్, ఉపాధ్యక్షుడిగా కోడి శేఖర్, ప్రధానకార్యదర్శిగా కాసకోటి నాగులు, సహాయ కార్యదర్శిగా మూశం గోవర్ధన్, కోశాధికారిగా అందె కోటి వెంకటేశ్, సభ్యులుగా మిర్యాల వెంకటేశ్, మూశం మహేశ్, గణేశ్, కోటేశ్వర్‌రావు, మంత్రి యాదగిరి, రావిరాల గణేశ్ ఎన్నికయ్యారు.

పాల సంఘం చైర్మన్ల ఎన్నిక



గాల్‌రెడ్డి



రాంరెడ్డి



సత్యనారాయణ

రాజాపేట : మండలంలోని చల్లూరు, జాల, దూదివెంకటాపురం గ్రామాల పాల సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. చల్లూరు అన్నదాత పాల సంఘం చైర్మన్‌గా అర్కాల గాల్‌రెడ్డి, జాల పాల సంఘం చైర్మన్‌గా గొల్లపల్లి రాంరెడ్డి, దూదివెంకటాపురం పాల సంఘం చైర్మన్‌గా చిమ్మి సత్యనారాయణ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా తిరుపతిరెడ్డి, బాలనర్సయ్య, గుంటి కృష్ణ, దొడ్డి కృష్ణ, కనకయ్య, వెంకటయ్య, కర్నాకర్లు ఎన్నికయ్యారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో ఆదివారం నిర్వహించిన పాలసంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చైర్మన్‌గా సింగనబోయిన సత్యనారాయణను ఎన్నుకున్నారు. అంతకు ముందు రొటేషన్ పద్ధతిలో ఖాళీ అయిన డెరెక్టర్ స్థానాలకు కొలగాని పాండు, తెడ్డు సుజాతలు ఎన్నికయ్యారు. నూతన కమిటీని సర్పంచ్ కాటిపల్లి సిద్దమ్మయాదయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం అభినందించారు. కార్యక్రమంలో పగుడాల రాజు, సింగనబోయిన వెంకటేశం, గోర్ల సత్యం, కంబాలపల్లి శ్రీశైలం, సాయికుమార్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపల్లి గ్రామంలో విద్యుత్ వైర్ తగిలి పాడి గేదె మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన జిట్టా మల్లయ్య ఆదివారం తన పాడి గేదెను మేతకు తీసుకెళ్తుండగా సమీపంలో ఉన్న విద్యుత్ వైర్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ. 60 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

మట్టి రోడ్డుతో తప్పని తిప్పలు

- బాహుపేట స్టేజీ – చిన్నకందుకూరు – మర్రిగూడెం గ్రామాల మధ్య కలగానే బీటీ రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



చిన్నకందుకూరు - బాహుపేట స్టేజీ వరకు ఉన్న మట్టి రోడ్డు

యాదగిరిగుట్ట రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో అన్నిరకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని పాలకులు చెబుతున్నా, ఆచరణలో మాత్రం అది ఎక్కడా కనబడడం లేదు. గ్రామాలకు బీటీ రోడ్లు లేక ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేట గ్రామ స్టేజీ నుంచి వయా గోధుమకుంట, చిన్నకందుకూరు మీదుగా మర్రిగూడెం గ్రామం వరకు రహదారి సౌకర్యం సరిగ్గా లేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మూడు గ్రామాలను కలుపుతూ ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా చేయాలని వేడుకుంటున్నారు. బాహుపేట స్టేజీ నుంచి మర్రిగూడెం గ్రామం వరకు 7 కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు గుంతలమయంగా మారింది. వర్షాకాలంలో ఈ రోడ్డు బురదమయంగా మారుతుండడంతో వాహనదారులు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. చిన్నకందుకూరు–బాహుపేట స్టేజీ మధ్యలో ఉన్న వాగు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ బీటీ రోడ్డు నిర్మిస్తే మోటకొండూర్ మండలానికి వెళ్లడానికి ఆయా గ్రామాల ప్రయాణికులకు దూరభారం తగ్గుతుంది. బీటీ రోడ్డు లేక 10 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు.

కేంద్ర మంత్రికి వినతి..

బాహుపేట స్టేజీ నుంచి మర్రిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ ఇటీవల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆయా గ్రామాల సర్పంచులు స్వయంగా వెళ్లి హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీల తీర్మాన కాపీలను సైతం మంత్రికి అందజేశారు.

దూరభారం తగ్గుతుంది..



“ బీటీ రోడ్డు నిర్మిస్తే బాహుపేట నుంచి మోటకొండూర్ మండలానికి వెళ్లడానికి ప్రయాణికులకు దూరభారం తగ్గుతుంది. వ్యవసాయ బావులకు వెళ్లే రైతులతో పాటు విద్యార్థులు వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలి.

– నమిలె రాజ్యలక్ష్మి, సర్పంచ్, చిన్నకందుకూరు

ఇబ్బందులు పడుతున్నాం



“ మట్టి రోడ్డుపై ప్రయాణం కొనసాగించలేకపోతున్నాం. వర్షాకాలంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బీటీ నిర్మిస్తే అత్యవసర పరిస్థితుల్లో ఆలేరు, జనగాం ప్రాంతాలకు వెళ్లేందుకు దూరభారం తగ్గుతుంది. ప్రభుత్వం స్పందించి వీలైనంత త్వరగా బీటీ రోడ్డు వేయాలని వేడుకుంటున్నాం.

– గడ్డం యాదయ్య, సర్పంచ్, మర్రిగూడెం

పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



మురుగు కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అనంతరం వార్డు పరిధిలో నిర్మించనున్న మురుగు కాలువ పనులను ప్రారంభించారు. ముఖ్యంగా రోడ్లు, సీసీరోడ్లు, మురికికాలువలు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం అనంతరం మున్సిపల్ సమావేశ మందిరం నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగళ్ల విజయసతీష్, గోపగోని లక్ష్మణ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, ఊడుగు రమేష్, కాసుగు బాలరాజు, దండ అరుణ్‌కుమార్, బండారు నర్సింహ, ఎంఎస్‌గౌడ్, తొర్పునూరి నర్సింహ, తాడూరి పరమేష్, వర్కాల రవి, జోర్క నగేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



పాఠశాలకు డెస్క్ బెంచీలు అందజేస్తున్న దాతలు

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ పల్లె ఇందిరా బాల్ నర్సయ్య గౌడ్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీ హైస్కూల్‌కు హైదరాబాద్ స్ట్రీట్ కాజ్ సెంటాన్స్ కాలేజీ బృందం ఆదివారం 60 డెస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రిషిక, స్ఫూర్తి, శ్రావణి, రిశికేష్, సోహెల్, హిమజా, విద్యా కమిటీ చైర్మన్ వడ్త్య శ్రీను, పల్లె కృష్ణగౌడ్, తాడూరి రాజు, ఉపాధ్యాయులు శ్రీహరి అయ్యంగార్, సంధ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ విలీన గ్రామాల అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్, రేవనపల్లి గ్రామాల్లోని వార్డుల్లో ఆయన పర్యటించారు. వీధులన్ని తిరిగి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముక్తాపూర్‌లో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, సుర్కంటి జ్యోతి రంగారెడ్డి, గుండు మధు, టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ, దారెడ్డి మల్లారెడ్డి, బాలచంద్రంగౌడ్, రోషన్, రావుల శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, గోదాసు సీతయ్య, బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, పాండు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

భువనగిరిటౌన్ : పట్టణంలోని జగదేవ్‌పూర్ రోడ్డులో రూ.10లక్షలతో నిర్మించ తలపెట్టిన వెల్డింగ్ అసోసియేషన్ కమిటీ హాల్ నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ, మున్సిపల్ చైర్మన్లు అమరేందర్‌గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొల్లు యాదగిరి

గుండాల : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్‌చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, దళిత బంధు ఇవ్వక పోవడం దారుణమన్నారు. గృహలక్ష్మి పథకం కింద కేవలం రూ.3 లక్షలు మాత్రమే ఇస్తామనడం సరికాదన్నారు. గృహలక్ష్మి పథకంలో మార్గదర్శకాలను సవరించి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు పంచాలన్నారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, ఉప్పల కొమురయ్య, సమాచార హక్కు చట్టం కార్యకర్త యాదగిరి, నర్సయ్య, సత్తయ్య, యాదిరెడ్డి, ఎల్లయ్య, కుమార్, రమేష్, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం



పల్లకీ సేవలో పాల్గొన్న సత్యసాయి సేవా భక్తులు

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలోని శ్రీ సత్యసాయి బాబా దేవాలయ ఆ వార్షికోవ్సవాన్ని ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నగరసంకీర్తన, జ్యోతి ప్రజ్వలన, పతాకావిష్కరణ, అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. స్వామివారి చిత్రపట పల్లకిసేవ, భజనలు నిర్వహించారు. అనంతరం ముక్త పద్మ కుమారులు అన్నదానం నిర్వహించి స్వామివారికి వెండి కిరిటాన్ని అందజేశారు. కార్యక్రమంలో కృష్ణకుమార్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రామచంద్రం, విజయ్, రాజేశ్వర్, శ్రీ నివాస్, సాయికృష్ణ, సత్యనారాయణ, రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని అల్లాపురం గ్రామంలోని శ్రీ సరళ మైసమ్మ దేవాలయంలో పంచమ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అధ్యక్షుడు అర్ధ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాజాపేట : మండలంలోని చల్లూరు ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2002–2003బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు వంచ ఉపేందర్‌రెడ్డి, మాధవి, మంజులత, రవీంద్రాచారి, రాఘవాచార్యులు, సురేష్, జోసెఫ్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతీలాల్‌కు సన్మానం

తుర్కపల్లి: ఆలేరు మార్కెట్ డైరెక్టర్‌గా ఎన్నికైన గుగులోత్ మోతీలాల్‌ను బీల్యాతండ గ్రామస్తులు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లచ్చీరాంనాయక్, రమేశ్‌నాయక్, నరేందర్‌నాయక్, బిక్షపతినాయక్, రాజునాయక్, కిషన్‌నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం



మోటకొండూర్ : ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



సంస్థాన్ నారాయణపురం: ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మోటకొండూర్ : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా నాయకుడు పన్నాల చంద్రశేఖరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన నరేష్, మాటూరి వెంకటేష్, గాజుల ప్రవీణ్‌గౌడ్, గాజుల బాలకృష్ణ, సురేష్ తదితరులు ఉన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ, సీతారాంపురం గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీరప్ప, నాయకులు మధన్‌మోహన్‌రెడ్డి, బుక్కా చంద్రశేఖర్, ఎర్రగొల్ల నర్సింహ, ప్రభాకర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వీరారెడ్డి, శివాజీ, లింగస్వామి, యాదయ్య, గిరి, నర్సింహ, వెంకటేశం, జంగయ్య, అశోక్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని జమీలాపేట, రాయరావుపేట, జియాపల్లి గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, నాయకులు సాయికుమార్, సందీప్, రాజేంధర్, బాల్‌రాజు, వినోద్, దర్శన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని లోతుకుంట గ్రామంలో జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ం కృష్ణ, పుల్లయ్య, సంకబుడ్డి హరికృష్ణ, ఐలయ్య, స్వామి, పాండు, తరుణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలి



ఆత్మకూరు(ఎం) : వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

తుర్కపల్లి: ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలను చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్‌చేశారు. ఆదివారం మండలంలోని మధాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడుముళ్ల మహేశ్, సోములు, యాట మహేశ్, మల్లేశం, ఆంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు .

ఆత్మకూరు(ఎం): జీఎస్ఆర్ టీవీ అజయ్ ముదిరాజ్‌పై దాడి చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం స్థానిక మెయిన్ రోడ్డులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నియోజక వర్గ ఇన్‌చార్జ్ చామకూర నారాయణ, మండల అధ్యక్షుడు తవిటి రాములు, మత్స్య కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు, నాయకులు కల్వల నర్సయ్య, బాలనర్సయ్య, ఎల్లబోయిన గోపాల్, తవిటి హరినాథం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



చెక్కులు అందజేస్తున్న పల్లె రవికుమార్

చౌటుప్పల్ : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. ఇటీవల మృతి చెందిన తంగడపల్లి గ్రామానికి చెందిన లింగాల జంగయ్యకు తాటి చెట్టుపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడిన అదే గ్రామానికి చెందిన ఇట్టగోని ముత్యాలుకు కార్పొరేషన్ నుంచి నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సత్యనారాయణ, చీకూరి ఈదయ్య, కంచర్ల మల్లయ్య ఉన్నారు.

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన సోమ సైదులు, గంగదేవి సత్తయ్యలు ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందారు. బత్తిని శ్రీనివాస్ తాటి చెట్టుపై నుంచి జారీ పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితులకు గీత కార్మిక సొసైటీ నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కులను ఆదివారం గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య గౌడ్, ఎక్సైజ్ ఎస్ఐలు జ్యోతిరెడ్డి, రాంబాబులు అందజేశారు . కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మొరిగాల రాజయ్య గౌడ్, కోశాధికారి ఎడ్ల చంద్రయ్య, డైరెక్టర్లు బైరు భిక్షం, లబ్దిదారులు సోమ సోమలక్ష్మి, గంగాదేవి మహేష్, బత్తిని శ్రీశైలం, ఎడ్ల భీముడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా బాలనర్సయ్య

యాదగిరిగుట్ట: తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా మండలంలోని వంగపల్లికి చెందిన రేగు బాలనర్సయ్యను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల అయిలయ్య యాదవ్, భువనగిరి పార్లమెంటరీ ఇన్‌చార్జ్ కుందారపు కృష్ణాచారి, బాబురావు, బండకింది కృష్ణ, కందుల కుమార్, భిక్షపతి, భాస్కర్, బాల్‌నర్సయ్య, లింగం ప్రభు, సిద్ధార్థ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం

భువనగిరిటౌన్ : రానున్న రోజుల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటపద్మజ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కన్యకపరమేశ్వర ఆలయానికి బీరువాను బహూకరించారు. మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు కస్తూరిబా కళాశాల విద్యార్థులకు పరుపులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు నర్సింహారావు, ప్రభాకర్, రవీందర్, భవానీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

బీబీనగర్: మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ సరేష్, పాండు, నరేష్‌గౌడ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం జంగంపల్లిలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠ, దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.

ప్రగతి నివేదన సభ వాయిదా

మోత్కూరు : ప్రగతి నివేదన సభ ఈ నె ల 29కి వాయిదా పడిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలోని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని గ్రామానికి చెందిన బక్క య్య, భిక్షపతి, దయానంద్, రామాస్వామి, సోమేశ్వర్, శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారిని పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, ఓల్దాస్ అంజయ్య, లక్ష్మయ్య, అర్జున్, యకుబి, జానిమియా పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యాదర్శి కల్లూరి మల్లేశం కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జహంగీర్, లింగయ్య, మాత య్య, వెంకటేశం, పెంటయ్య, బలరాం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన కందుల పెద్ద భిక్షం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమకూర్చిన రూ. 15 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజిరెడ్డి, మల్లారెడ్డి, నర్సింహ, రాంరెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్లలో నిరుపేద కుటుంబానికి చెందిన బండారు గోపి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. గోపి మృతదేహానికి సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ఉప సర్పంచ్ కొమ్ము నరేష్ నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 7వేల ఆర్థికసాయం అందజేశారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని యాదగిరిపల్లికి చెందిన బూడిద గీత కుమారుడు శ్రీధర్ ఉన్నత చదువుల కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల గణేష్ యాదవ్, గుండు నర్సింహగౌడ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బూడిద మధు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భువనగిరిటౌన్ : పట్టణంలోని కుమ్మరివాడలో ఆదివారం పోచమ్మతల్లి బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు శివ సత్తుల నృత్యాలతో బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.